

జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ క్లబ్ వద్ద..



గణపతి కాంప్లెక్స్ వెనకాల కుప్పగా వేసిన చెట్లకొమ్మలు



నవోదయ కాలనీలో ఎండిన చెట్లకొమ్మలు



ఎల్ఐసీ కాలనీలో చెత్త కుప్ప



జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్.24లో రోడ్డు పక్కన చెత్తకుప్ప



జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్. 36లో..

రోడ్లపై చెట్లకొమ్మలను తొలగించరూ..!

- వర్షాలకు కూలినవి కొన్ని
- విద్యుత్ సిబ్బంది తొలగించినవి మరికొన్ని
- పారిశుధ్య సిబ్బంది తొలగించాలంటున్న ప్రజలు

బంజారాహిల్స్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): కాలనీలు, బస్తీల్లో రోడ్లు చూస్తే 'క్లీన్ హైదరాబాద్' కేవలం అధికారుల ప్రకటనలకే పరిమితమని స్పష్టమవుతోంది. రోడ్లపై కొన్నిచోట్ల వర్షానికి కూలిన చెట్లకొమ్మలు, ఇంకొన్ని చోట్ల విద్యుత్ సిబ్బంది తీగలకు అడ్డుగా ఉన్నాయని తొలగించిన చెట్లకొమ్మలు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా శ్రీనగర్‌కాలనీ, నవోదయకాలనీ, ఎల్ఐసీ కాలనీ, జూబ్లీహిల్స్‌లో ఎక్కడ చూసినా రోడ్లపై చెట్లకొమ్మలే కనిపిస్తున్నాయి. అడుగడుగునా ఇవి కుప్పలుగా పడి ఉండడంతో వాటిలోకి వీధి శునకాలు చేరి దారి మొత్తం విస్తరించేలా చేస్తున్నాయని స్థానికులు అంటున్నారు. వర్షానికి ఈ కుప్పలు తడిచి ఎండకు ఎండడం వల్ల దుర్వాసన రావడంతో దోమలు విజృంభిస్తున్నాయి. పాదచారులు, వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ పారిశుధ్య సిబ్బంది ఈ చెట్లకొమ్మలను తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



విద్యుత్ తీగలపై వాలిన చెట్టుకొమ్మలను కట్ చేస్తున్న సిబ్బంది

వర్షానికి రహదారులు జలమయం

- మధురానగర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం
- పలుచోట్ల ట్రాఫిక్‌జామ్

పంజాగుట్ట, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఈదురుగాలులతో గురువారం సాయంత్రం ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. పలుప్రాంతాల్లో రహదారులపై వరదనీరు నిలవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఖైరతాబాద్ - ఎర్రగడ్డ ప్రధాన రహదారిలో ట్రాఫిక్‌జామ్ అయింది. వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్‌కాలనీ సి-బ్లాక్‌లో చెట్టుకొమ్మలు 11కేవీ విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. స్థానికుల ఫిర్యాదు మేరకు విద్యుత్ ఏడీఈ శ్రీనివాస్, ఏఈ తిరుపతిరావు సిబ్బందితో వచ్చి చెట్టుకొమ్మలు తొలగించారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. మధురానగర్ సంక్షేమ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోడె సాంబశివరావు, కళ్యాణ్ చక్రవర్తి విద్యుత్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



ఖైరతాబాద్‌లో పడుతున్న వర్షం

తలసానికి మాధవరం పరామర్శ

బేగంపేట, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆదర్శనగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం పరామర్శించారు. తలసాని సోదరుడు శంకర్‌యాదవ్ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే వెంట బేగంపేటకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత టి.శ్రీహరి తదితరులు ఉన్నారు.



తలసానిని పరామర్శిస్తున్న కృష్ణారావు

శుభాకాంక్షలు

జలమండలి ఎండీగా బాధ్యతలు చేపట్టిన అశోక్‌రెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న రెహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

- యూసుఫ్‌గూడ, ఆంధ్రజ్యోతి





ఫిలింనగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

రోడ్డు పనులను పూర్తి చేయండి

బంజారాహిల్స్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ అధికారులకు సూచించారు. ఫిలింనగర్ ఏబీఎన్ కార్యాలయం వద్ద చాలాకాలం క్రితం రోడ్డు పనుల కోసం నిధులు మంజూరయ్యాయి. ఎన్నికలు రావడంతో పనులు వాయిదా పడుతూ వచ్చాయి. ఈ రోడ్డుతో పాటు మిగతా బస్తీల్లో పెండింగ్ పనులను కార్పొరేటర్ జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఈఈ విజయకుమార్‌తో కలిసి గురువారం పరిశీలించారు. దశలవారీగా అన్ని పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ సూచించారు.

స్కూల్ ఆటోలపై ప్రత్యేక డ్రైవ్

- నిబంధనలు పాటించని 621 మందిపై కేసులు నమోదు

హైదరాబాద్ సిటీ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): స్కూల్ పిల్లలను తరలిస్తున్న ఆటోలపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు గురువారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 7.30 గంటల నుంచి 9.30 గంటల వరకు 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్కూల్ ఆటోలను తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటో నడుపుతున్న 11 మంది, ఎక్కువ మంది స్కూల్ పిల్లలను తరలిస్తున్న 95 మంది, ఒక మైనర్ ఆటోడ్రైవర్, ఫైలెట్ డ్రైవర్‌ను కలిగి ఉన్న 57 మంది, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తున్న 40 మంది, యూనిఫాం ధరించని 406 మంది, డాక్యుమెంట్లు లేకుండా ఆటోలను నడుపుతున్న 11 మందిపై కేసులు నమోదు చేశారు. స్కూల్ ఆటోల్లో విద్యార్థులను తరలిస్తున్న ఆటోలను తల్లిదండ్రులు, పాఠశాల నిర్వాహకులు గమనిస్తుండాలని అడిషనల్ సీపీ ట్రాఫిక్ పి.విశ్వప్రసాద్ తెలిపారు. పరిమితికి మించి విద్యార్థులను ఆటోలో తరలించకుండా చూడాలని సూచించారు.



స్కూల్ ఆటోను తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీస్

అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

హయత్‌నగర్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సంస్కృతం, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్, స్టాటిస్టిక్స్-1 బోధన చేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జ్యోత్స్నప్రభ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సర్టిఫికెట్లను జూలై 2న హయత్‌నగర్‌లోని కళాశాలలో సమర్పించాలని సూచించారు.

ఎన్‌ఆర్‌ఆర్‌పురంలో మాగంటి ప్యానెల్ విజయం

బంజారాహిల్స్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎస్ఆర్ఆర్ పురం హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ప్యానెల్ విజయం సాధించింది. ఈ నెల 23న మాగంటి గోపీనాథ్ బలపర్చిన సెక్యులర్ ప్యానెల్, కార్పొరేటర్ బాబాఫసీయుద్దీన్ బలపర్చిన యునైటెడ్ ప్యానెల్ పోటీ పడ్డాయి. సెక్యులర్ ప్యానెల్ విజయం సాధించింది. అనంతరం ఈ నెల 26న సొసైటీ కార్యవర్గం ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా ఎస్‌కె.యాసుఫుద్దీన్, ఉపాధ్యక్షుడిగా ఐలయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎండి.ఇమాంగోరి, కోశాధికారిగా సత్యనారాయణ, బోర్డు సభ్యులుగా ఎం.రెహమాన్, సీఎస్ రామ్మోహన్, అక్తర్ సుల్తానా, అమృత నియమితులయ్యారు. వీరంతా గురువారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాగంటిని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కాలనీలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. దశల వారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎన్‌ఆర్‌ఆర్‌పురం నూతన కమిటీ

రోడ్లపై చెత్త వేస్తే జరిమానా : జెడ్సీ

ఖైరతాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ ఆటో టిప్పర్లకు చెత్తను ఇవ్వకుండా రోడ్లపై వేసే దుకాణాలు, వాణిజ్య సముదాయాల నిర్వాహకులకు జరిమానాలు విధించాలని ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జోన్ పరిధిలోని మెహిదీపట్నం సర్కిల్‌తో పాటు పలు ప్రాంతాల్లో శానిటేషన్ పనులను పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతీ ప్రాంతానికి స్వచ్ఛ ఆటో టిప్పర్లు వెళ్లేలా అధికారులు చొరవ చూపాలని సూచించారు. ఇకపై తరచూ తాను అన్ని సర్కిళ్లలో తనిఖీలు చేపడతానని తెలిపారు. కార్యక్రమంలో సర్కిల్-12 ఉప కమిషనర్ నాగేశ్వరరావు, వైద్యాధికారి డాక్టర్ విజయ్‌రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.



శానిటేషన్ పనులను సమీక్షిస్తున్న జోనల్ కమిషనర్ అనుదీప్ జయంతి, అధికారులు

బోనాల పండుగకు బందోబస్తు పెంచండి



ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌కు వినతిపత్రం ఇస్తున్న మైత్రీ, శాంతి కమిటీల ప్రతినిధులు


ఖైరతాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఆషాడమాసం బోనాల వేడుకలకు అన్ని దేవాలయాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కోరుతూ సెంట్రల్‌జోన్ మైత్రీ, శాంతి కమిటీల సభ్యులు పోలీసులను కోరారు. గురువారం సైఫాబాద్ ఏసీపీ కార్యాలయంతో పాటు ఖైరతాబాద్, సైఫాబాద్ ఇన్‌స్పెక్టర్లు రాజశేఖర్, రాఘవేందర్‌కు వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మైత్రీ, శాంతి కమిటీల ప్రతినిధి నాగేశ్వరరావు మాట్లాడుతూ బోనాల పండుగ రోజు ఖైరతాబాద్ ఏడుగుళ్ల ఆలయం మహంకాళి, చింతలబస్తీ సప్తమాత, జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదురుగా ఉన్న భూలక్ష్మమ్మ, నల్లపోచమ్మ ఆలయాల్లో బోనాలతో వందలాదిగా మహిళలు వస్తుంటారని తెలిపారు. బోనాలతో వచ్చేవారికి, భక్తులకు వేరుగా దర్శనాలు కల్పించాలని కోరారు. ఆలయాల వద్ద షీ టీమ్స్ బృందాలను మఫ్టీలో ఉంచాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు అనిల్‌కుమార్, పులి సంతోష్, రవీందర్, కుమార్, అబ్దుల్ సత్తార్, లీలా, కృష్ణ, పునీత్, నర్సింగ్‌రావు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

మియాపూర్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మియాపూర్‌లోని సర్వేనంబర్ 100, 101లోని అక్రమ నిర్మాణాలను గురువారం హుడా అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో కలిసి కూల్చివేశారు. ఖాళీ భూములను పేదలు ఆక్రమించడానికి ప్రయత్నించడంతో పోలీసులకు, పేదలకు, కబ్జారాయళ్ల మధ్య వివాదం రాజుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హుడా, పోలీసులు ఈ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించిన వారిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. 56 మందిని అరెస్టు చేశారు. ప్రభుత్వ భూమిలో ఎనిమిది నిర్మాణాలను కూల్చివేశారు.

ఏబీవీపీ ఆందోళన

దుండిగల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ఐటీ ఫార్మా కళాశాలలో మూడో సంవత్సరం విద్యార్థినిని ప్రిన్సిపాల్ వేధింపులకు గురిచేస్తున్నాడంటూ ఏబీవీపీ నాయకులు గురువారం ఉదయం 8 గంటలకు కళాశాలలో ఆందోళన చేపట్టారు. ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వీరికి మద్దతుగా కొంతమంది విద్యార్థినులు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. చివరకు కళాశాల అధ్యాపకులు పరిస్థితిని చక్కదిద్దడంతో ఏబీవీపీ నాయకులు ఆందోళన విరమించారు.



ఇండోనేషియా కాన్సుల్ అధికారులతో హెచ్‌సీయూ వీసీ, అధికారులు

హెచ్‌సీయూను సందర్శించిన ఇండోనేషియా కాన్సుల్ జనరల్

- ఇండోనేషియా వర్సిటీలకు హెచ్‌సీయూ సహకారంపై చర్చ

హైదరాబాద్ సిటీ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని రిపబ్లిక్ ఆఫ్ ఇండోనేషియా కాన్సుల్ జనరల్ బృందం సందర్శించింది. ముంబై కార్యాలయం నుంచి హెచ్‌సీయూకు వచ్చిన వారిలో కాన్సుల్ జనరల్ ఎడ్డీ వార్డోయో, ప్రోటోకాల్ కాన్సుల్ కె.ఐ.జింటింగ్, వీసా అధికారి ముహమ్మద్ సయప్రుద్దీన్ అఖ్బార్‌తో కలిసి ఇఫ్లూ హైదరాబాద్ పీహెచ్‌డీ స్కాలర్ ఫిల్జా ఫర్హానా హసిబువాన్, ఎన్ఐటీ వరంగల్ బీటెక్ విద్యార్థి ఫర్రాస్ హైదర్ రెహమాన్ తదితరులు ఉన్నారు. వీరికి హైదరాబాద్ విశ్వవిద్యాలయం తరఫున ఇంటర్నేషనల్ అఫైర్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ చేతన్ శ్రీవాస్తవ స్వాగతం పలికారు. హెచ్‌సీయూ వైస్‌చాన్స్‌లర్ బీజే రావును కలిసి యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్-ఇండోనేషియాలోని విశ్వవిద్యాలయాల మధ్య సహకారం గురించి చర్చించారు. ఈ సందర్భంగా వర్సిటీలో ఆఫర్ చేస్తున్న కోర్సులు, పరిశోధన అవకాశాలను ఇండోనేషియా ప్రతినిధులకు హెచ్‌సీయూ వీసీ ప్రొఫెసర్ బీజే రావు పరిచయం చేశారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో అతితక్కువ ఖర్చుతో నాణ్యమైన ఉన్నత విద్యనందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఐఓఈ డైరెక్టర్ ఎం.ఘనశ్యామ్‌కృష్ణ, ఆర్అండ్‌డీ డైరెక్టర్ ఎస్ఎల్ సబాత్, ఇంటర్నేషనల్ అఫైర్స్ అసోసియేట్ డైరెక్టర్ అలోక్ కుమార్ మిశ్రా, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఆశిష్ జాకబ్ థామస్ పాల్గొన్నారు.

పాతబస్తీలో నేరాలకు అడ్డుకట్ట వేయాలి :రాజాసింగ్

హైదరాబాద్ సిటీ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పాతబస్తీలో హత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని, అక్కడ లా అండ్ ఆర్డర్ నిస్తేజంగా మారిపోయిందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. రాత్రి పూట పోలీసులు పెట్రోలింగ్ చేస్తుంటే వారిపై మజ్లిస్ ఎమ్మెల్యేలు ఒత్తిడి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఎంఐఎం విషయంలో స్పందించడంలేదన్నారు. పాతబస్తీలో నేరాలకు అడ్డుకట్టు వేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

విధ్వంసకర ప్రాజెక్టును ఉపసంహరించాలి

- ఫార్మాసిటీని రద్దు చేసి మెగాసిటీని తేవద్దు : ప్రొ. దేసర్డా

పంజాగుట్ట, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఫార్మాసిటీని రద్దు చేసి దాని స్థానంలో విధ్వంసకర ప్రాజెక్టును తీసుకురావటం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని, దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని మహారాష్ట్ర రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ సభ్యుడు, ఆర్థికవేత్త ప్రొఫెసర్ హెచ్.ఎం దేసర్డా డిమాండ్ చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో శాస్త్రవేత్త డాక్టర్ బాబు రావు, పర్యావరణవేత్త కవుల సరస్వతి, టి.శివప్రసాద్ రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు. తాను రంగారెడ్డి జిల్లా యాచారం మండలం ఫార్మాసిటీ బాధిత గ్రామాల్లో వ్యవసాయం చేస్తూ, అనేక రకాల పంటలు పండిస్తున్నారని, పశుసంపద కూడా చాలా ఉందని తెలిపారు. ప్రస్తుతం మెగాసిటీ అని భూమి తీసుకుంటే సమస్య మళ్లీ మొదటికి వస్తుందన్నారు. ప్రకృతి సిద్ధంగా జరుగుతున్న వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థని ప్రోత్సహించాలని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్థికవేత్త ప్రొఫెసర్ హెచ్.ఎం దేసర్డా

వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి



కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న బస్తీ దవాఖానా వైద్యులు, సిబ్బంది

పంజాగుట్ట, జూన్27 (ఆంధ్రజ్యోతి): బస్తీ దవాఖానా వైద్యులు, సిబ్బందికి వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని కాంట్రాక్టు ఎంబీబీఎస్ డాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. మూడు నెలలుగా జీతాలు రాక నానా ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గురువారం వెంగళరావునగర్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్(ఐ.ఐ.హెచ్. ఎఫ్.డబ్ల్యూ) కార్యాలయంలో డీఎంహెచ్‌ఓలు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విషయం తెలుసుకున్న బస్తీ దవాఖానా వైద్యులు, సిబ్బంది అక్కడికి చేరుకుని ఆందోళన నిర్వహించారు. లోపలికి వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు, వైద్యులు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి ప్రతి నెలా ఐదవ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రతినిధుల బృందం మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి వినతిపత్రం అందించి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వాటిని పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

హర్షశ్రీకి ఏపీ లాసెట్‌లో 9వ ర్యాంకు



హైదరాబాద్ సిటీ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఏపీలోని నంద్యాల ఎన్జీవోస్ కాలనీకి చెందిన తొమ్మండ్రు గురు హర్షశ్రీకి ఏపీ లాసెట్‌లో 9వ ర్యాంకు లభించింది. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ చదివిన ఆమె 991 మార్కులు సాధించి తెలంగాణలో మూడో ర్యాంకు సాధించారు. అయితే ఈ ఏడాది జరిగిన తెలంగాణ లాసెట్‌లో రాష్ట్రస్థాయిలో 71వ ర్యాంకు సాధించిన హర్షశ్రీ.. తాజాగా ఏపీ లాసెట్‌లో 9వ ర్యాంకు సాధించారు. లా పూర్తిచేసిన తర్వాత జ్యుడీషియల్ సర్వీస్‌లో చేరడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

అరబిక్‌లో సయ్యిదా మర్యమ్ గజాలకు డాక్టరేట్

హైదరాబాద్ సిటీ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మెహిదీపట్నంలోని సెయింట్ ఆన్స్ మహిళా డిగ్రీ కళాశాలలో అరబిక్ భాషా శాస్త్ర అధ్యాపకురాలిగా పనిచేస్తున్న సయ్యిదా మర్యమ్ గజాల ఉస్మానియా యూనివర్సిటీ నుంచి అరబిక్‌లో డాక్టరేట్ పొందారు. హైదరాబాద్‌లోని గ్రంథాలయాల్లో ఉన్న 'హదీసు చేతిరాత ప్రతుల విశ్లేషణ' అంశంపై పరిశోధన చేసిన సయ్యిదా మర్యమ్ గజాల సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ ప్రకటించారు. కాగా, ఉస్మానియా అరబిక్ విభాగాధిపతిగా వ్యవహరిస్తున్న సీనియర్ ప్రొఫెసర్ సయ్యిదా తలత్ సుల్తానా ఆమెకు పర్యవేక్షకుడిగా వ్యవహరించారు.

సివిల్స్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

హైదరాబాద్ సిటీ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): యూపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించే సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి సూచించారు. ఈ మేరకు తన కార్యాలయంలో క్రిష్ణప్రదీప్ 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ వాల్‌పోస్టర్‌ను గురువారం ఆయన ఆవిష్కరించారు. అకాడమీ ఛైర్మన్ క్రిష్ణప్రదీప్ మాట్లాడుతూ యూపీఎస్‌సీ-2025లో నిర్వహిస్తున్న సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఆప్షనల్ ఎంపికపై 7 రోజులపాటు ఉచిత తరగతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎన్వీఎస్ రెడ్డి

సైబరాబాద్‌లో ఇన్‌స్పెక్టర్‌ల బదిలీలు

హైదరాబాద్ సిటీ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పలువురు ఇన్‌స్పెక్టర్‌లను బదిలీ చేస్తూ సీపీ అవినాష్ మహంతి ఆదేశాలు జారీ చేశారు. ఐటీకారిడార్ ఉమెన్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఎస్.భరత్‌కుమార్‌ను సూరారం పోలీస్టేషన్‌కు, కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ డి.కృష్ణమోహన్‌ను మాదాపూర్‌కు, మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ జి.మల్లేశ్‌ను జీడిమెట్ల ఎస్‌హెచ్‌ఓగా, ఐటీసెల్ ఇన్‌స్పెక్టర్ కొత్తపల్లి ముత్తును కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ కె.క్యాస్ట్రోను రాజేంద్రనగర్ ఎస్‌హెచ్‌ఓగా, ఎస్‌టీ ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్‌ను మైలార్‌దేవ్‌పల్లికి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎం.భూపాల్ శ్రీధర్‌ను చేవెళ్ల ఎస్‌హెచ్‌ఓగా, మేడ్చల్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కె.నరసింహను షాద్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేశారు. చేవెళ్ల ఇన్‌స్పెక్టర్ ఎం.లక్ష్మారెడ్డిని ఐటీ కారిడార్ ఉమెన్ పోలీస్‌స్టేషన్‌కు, శంకరపల్లి, మోకిల పోలీస్‌స్టేషన్‌లో డీఐగా పనిచేస్తున్న ఆందోల్ నాగరాజును అల్వాల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు, జీడిమెట్ల డీఐగా పనిచేస్తున్న విజయ్‌నాయక్‌ను మాదాపూర్ డీఐగా, మాదాపూర్ డీఐ రమేష్‌నాయుడును చేవెళ్ల డీఐగా, మేడ్చల్ ఎస్‌ఓటీ ఇన్‌స్పెక్టర్ కొచ్చర్ల రవిని అత్తాపూర్ డీఐగా, మైలార్‌దేవ్‌పల్లి డీఐగా పనిచేస్తున్న గొల్ల తిమ్మప్పను మేడ్చల్ సీసీఎస్‌కు బదిలీ చేశారు. మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ పి.మధు, జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ పి. శ్రీనివాసరావులను సైబర్ క్రైం రాణాకు, రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ బి.నాగేంద్రబాబును స్పెషల్ బ్రాంచ్‌కు, షాద్‌నగర్ ఇన్‌స్పెక్టర్ కె.ప్రదీప్ లింగంను సీపీఓకు బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

'కాలిడోస్కోప్ 3.0'పై జాతీయస్థాయి సదస్సు

అల్వాల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ అకాడమీ ఆఫ్ కన్జర్వేటివ్ డెంటిస్ట్రీ అండ్ ఎండోడొంటిక్స్(ఐఏసీడీఈ) సహకారంతో ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్, కన్జర్వేటివ్ డెంటిస్ట్రీ, ఎండోడాంటిక్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం 'కాలిడోస్కోప్ 3.0' పై జాతీయస్థాయి సదస్సును నిర్వహించారు. డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(డీసీఐ) అధ్యక్షుడు డాక్టర్ దిబ్యేందు ముజుందార్ సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సుకు దేశం నలుమూలల నుంచి 150 మంది ప్రతినిధులు హాజరయ్యారు. జనరల్ ఆఫీసర్ కమాండింగ్, మేజర్ జనరల్ రాకేష్‌మనోచా, బ్రిగేడియర్ ప్రశాంత్ హలిగేరి, ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మమతా కౌశిక్, డాక్టర్ దీపక్‌శర్మ, డాక్టర్ ఆర్ఎస్ మోహన్‌కుమార్, డాక్టర్ గిరిష్ పర్మార్, తదితరులు పాల్గొన్నారు.



'కాలిడోస్కోప్ 3.0 సదస్సులో డాక్టర్ దిబ్యేందు ముజుందార్ రాకేష్‌మనోచా తదితరులు

పాతబస్తీలో నేరాలకు అడ్డుకట్ట వేయాలి :రాజాసింగ్

హైదరాబాద్ సిటీ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పాతబస్తీలో హత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని, అక్కడ లా అండ్ ఆర్డర్ నిస్తేజంగా మారిపోయిందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. రాత్రి పూట పోలీసులు పెట్రోలింగ్ చేస్తుంటే వారిపై మజ్లిస్ ఎమ్మెల్యేలు ఒత్తిడి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఎంఐఎం విషయంలో స్పందించడంలేదన్నారు. పాతబస్తీలో నేరాలకు అడ్డుకట్టు వేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

విధ్వంసకర ప్రాజెక్టును ఉపసంహరించాలి

● ఫార్మాసిటీని రద్దు చేసి మెగాసిటీని తేవద్దు : ప్రొ. దేసర్దా


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్థికవేత్త ప్రొఫెసర్ హెచ్.ఎం దేసర్దా

పంజాగుట్ట, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఫార్మాసిటీని రద్దు చేసి దాని స్థానంలో విధ్వంసకర ప్రాజెక్ట్‌ను తీసుకురావటం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని, దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని మహారాష్ట్ర రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ సభ్యుడు, ఆర్థికవేత్త ప్రొఫెసర్ హెచ్.ఎం దేసర్దా డిమాండ్ చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో శాస్త్రవేత్త డాక్టర్ బాబు రావు, పర్యావరణవేత్త కవుల సరస్వతి, టి.శివప్రసాద్ రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు. తాను రంగారెడ్డి జిల్లా యాచారం మండలం ఫార్మాసిటీ బాధిత గ్రామాల్లో వ్యవసాయం చేస్తూ, అనేక రకాల పంటలు పండిస్తున్నారని, పశుసంపద కూడా చాలా ఉందని తెలిపారు. ప్రస్తుతం మెగాసిటీ అని భూమి తీసుకుంటే సమస్య మళ్లీ మొదటికి వస్తుందన్నారు. ప్రకృతి సిద్ధంగా జరుగుతున్న వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థని ప్రోత్సహించాలని అన్నారు.

వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి


కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న బస్తీ దవాఖానా వైద్యులు, సిబ్బంది

పంజాగుట్ట, జూన్27 (ఆంధ్రజ్యోతి): బస్తీ దవాఖానా వైద్యులు, సిబ్బందికి వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని కాంట్రాక్టు ఎంబీబీఎస్ డాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. మూడు నెలలుగా జీతాలు రాక నానా ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గురువారం వెంగళరావునగర్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్(ఐ.ఐ.హెచ్. ఎఫ్.డబ్ల్యూ) కార్యాలయంలో డీఎంహెచ్‌ఓలు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విషయం తెలుసుకున్న బస్తీ దవాఖానా వైద్యులు, సిబ్బంది అక్కడికి చేరుకుని ఆందోళన నిర్వహించారు. లోపలికి వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు, వైద్యులు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి ప్రతి నెలా ఐదవ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రతినిధుల బృందం మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి వినతిపత్రం అందించి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వాటిని పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

హర్షశ్రీకి ఏపీ లాసెట్‌లో 9వ ర్యాంకు



హైదరాబాద్ సిటీ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఏపీలోని నంద్యాల ఎన్జీవోస్ కాలనీకి చెందిన తొమ్మండ్రు గురు హర్షశ్రీకి ఏపీ లాసెట్‌లో 9వ ర్యాంకు లభించింది. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ చదివిన ఆమె 991 మార్కులు సాధించి తెలంగాణలో మూడో ర్యాంకు సాధించారు. అయితే ఈ ఏడాది జరిగిన తెలంగాణ లాసెట్‌లో రాష్ట్రస్థాయిలో 71వ ర్యాంకు సాధించిన హర్షశ్రీ.. తాజాగా ఏపీ లాసెట్‌లో 9వ ర్యాంకు సాధించారు. లా పూర్తిచేసిన తర్వాత జ్యుడీషియల్ సర్వీస్‌లో చేరడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

అరబిక్‌లో సయ్యిదా మర్యమ్ గజాలకు డాక్టరేట్

హైదరాబాద్ సిటీ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మెహిదీపట్నంలోని సెయింట్ ఆన్స్ మహిళా డిగ్రీ కళాశాలలో అరబిక్ భాషా శాస్త్ర అధ్యాపకురాలిగా పనిచేస్తున్న సయ్యిదా మర్యమ్ గజాల ఉస్మానియా యూనివర్సిటీ నుంచి అరబిక్‌లో డాక్టరేట్ పొందారు. హైదరాబాద్‌లోని గ్రంథాలయాల్లో ఉన్న 'హదీసు చేతిరాత ప్రతుల విశ్లేషణ' అంశంపై పరిశోధన చేసిన సయ్యిదా మర్యమ్ గజాల సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ ప్రకటించారు. కాగా, ఉస్మానియా అరబిక్ విభాగాధిపతిగా వ్యవహరిస్తున్న సీనియర్ ప్రొఫెసర్ సయ్యిదా తలత్ సుల్తానా ఆమెకు పర్యవేక్షకుడిగా వ్యవహరించారు.

సివిల్స్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎన్వీఎస్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): యూపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించే సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి సూచించారు. ఈ మేరకు తన కార్యాలయంలో క్రిష్ణప్రదీప్ 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ వాల్‌పోస్టర్‌ను గురువారం ఆయన ఆవిష్కరించారు. అకాడమీ చైర్మన్ క్రిష్ణప్రదీప్ మాట్లాడుతూ యూపీఎస్‌సీ-2025లో నిర్వహిస్తున్న సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఆప్షనల్ ఎంపికపై 7 రోజులపాటు ఉచిత తరగతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సైబరాబాద్‌లో ఇన్‌స్పెక్టర్‌ల బదిలీలు

హైదరాబాద్ సిటీ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పలువురు ఇన్‌స్పెక్టర్‌లను బదిలీ చేస్తూ సీపీ అవినాష్ మహంతి ఆదేశాలు జారీ చేశారు. ఐటీకారిడార్ ఉమెన్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఎస్.భరత్‌కుమార్‌ను సూరారం పోలీస్‌స్టేషన్‌కు, కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ డి.కృష్ణమోహన్‌ను మాదాపూర్‌కు, మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ జి.మల్లేశ్‌ను జీడిమెట్ల ఎస్‌హెచ్‌ఓగా, ఐటీసెల్ ఇన్‌స్పెక్టర్ కొత్తపల్లి ముత్తును కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ కె.క్యాస్ట్రోను రాజేంద్రనగర్ ఎస్‌హెచ్‌ఓగా, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్‌ను మైలార్‌దేవ్‌పల్లికి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎం.భూపాల్ శ్రీధర్‌ను చేవెళ్ల ఎస్‌హెచ్‌ఓగా, మేడ్చల్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కె.నరసింహను షాద్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేశారు. చేవెళ్ల ఇన్‌స్పెక్టర్ ఎం.లక్ష్మారెడ్డిని ఐటీ కారిడార్ ఉమెన్ పోలీస్‌స్టేషన్‌కు, శంకరపల్లి, మోకిల పోలీస్‌స్టేషన్‌లో డీఐగా పనిచేస్తున్న ఆందోల్ నాగరాజును అల్వాల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు, జీడిమెట్ల డీఐగా పనిచేస్తున్న విజయ్‌నాయక్‌ను మాదాపూర్ డీఐగా, మాదాపూర్ డీఐ రమేష్‌నాయుడును చేవెళ్ల డీఐగా, మేడ్చల్ ఎస్‌ఓటీ ఇన్‌స్పెక్టర్ కొచ్చర్ల రవిని అత్తాపూర్ డీఐగా, మైలార్‌దేవ్‌పల్లి డీఐగా పనిచేస్తున్న గొల్ల తిమ్మప్పను మేడ్చల్ సీసీఎస్‌కు బదిలీ చేశారు. మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ పి.మధు, జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ పి. శ్రీనివాసరావులను సైబర్ క్రైం రాణాకు, రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ బి.నాగేంద్రబాబును స్పెషల్ బ్రాంచ్‌కు, షాద్‌నగర్ ఇన్‌స్పెక్టర్ కె.ప్రదీప్ లింగంను సీపీఓకు బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

'కాలిడోస్కోప్ 3.0'పై జాతీయస్థాయి సదస్సు


'కాలిడోస్కోప్ 3.0 సదస్సులో డాక్టర్ దిబ్యేందు ముజుందార్ రాకేష్‌మనోచా తదితరులు

అల్వాల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ అకాడమీ ఆఫ్ కన్సర్వేటివ్ డెంటిస్ట్రీ అండ్ ఎండోడొంటిక్స్(ఐఏసీడీఈ) సహకారంతో ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్, కన్సర్వేటివ్ డెంటిస్ట్రీ, ఎండోడాంటిక్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం 'కాలిడోస్కోప్ 3.0' పై జాతీయస్థాయి సదస్సును నిర్వహించారు. డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(డీసీఐ) అధ్యక్షుడు డాక్టర్ దిబ్యేందు ముజుందార్ సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సుకు దేశం నలుమూలల నుంచి 150 మంది ప్రతినిధులు హాజరయ్యారు. జనరల్ ఆఫీసర్ కమాండింగ్, మేజర్ జనరల్ రాకేష్‌మనోచా, బ్రిగేడియర్ ప్రశాంత్ హాలిగేరి, ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మమతా కౌశిక్, డాక్టర్ దీపక్‌శర్మ, డాక్టర్ ఆర్ఎస్ మోహన్‌కుమార్, డాక్టర్ గిరిష్ పర్మార్, తదితరులు పాల్గొన్నారు.

క్లాసులే జరగవు.. పాసయ్యేదెలా?

● గాంధీ మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థుల ఆవేదన
● ఆస్పత్రి ఎదుట ధర్నా.. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్


గాంధీ మెడికల్ కాలేజీ ముందు ధర్నా చేస్తున్న వైద్య విద్యార్థులు

అడ్డగుట్ట, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): గాంధీ మెడికల్ కాలేజీలో సకాలంలో క్లాస్‌లు జరగడంలేదు. ఈరోజు క్లాస్ ఉంది మేడం అని మేమే చెప్పాల్సిన పరిస్థితి. గత ఏడాది మూడు శాతమే పాసయ్యారు. మేము కూలీలమా, వైద్యులమా అన్న భావన కలుగుతోంది. మాకు న్యాయం చేయండి.. అంటూ సికింద్రాబాద్‌లోని గాంధీ మెడికల్ కాలేజీ ముందు అలైడ్ వైద్య విద్యార్థులు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులు రాజు, కిషోర్‌లు మాట్లాడుతూ గాంధీ మెడికల్ కాలేజీలో చదువుతున్న తమకు ఎవ్వరూ గుర్తింపు ఇవ్వడంలేదని, సరైన సమయంలో సిలబస్ జరగకపోవడంతో గత ఏడాది విద్యార్థులు పరీక్ష రాస్తే అందులో వందలో మూడు శాతం మాత్రమే పాసయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీ మెడికల్ కాలేజీలో 240 మంది అనుబంధ వైద్య విద్యార్థులు చదువుతున్నప్పటికీ వారంలో రెండు రోజులు కూడా సరిగ్గా క్లాస్‌లు జరగడంలేదన్నారు. సరైన హాస్టల్ సౌకర్యాలు లేవు, కాలేజీకి వస్తే చిన్నచూపు చూస్తున్నారు, కాలేజీలో అధ్యాపకులు లేకపోవడం వల్లే తాము ఫెయిల్ అయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు.

సాధారణంగా 40శాతం మార్కులొస్తే ఉత్తీర్ణులుగా ప్రకటిస్తారని, వారికి మాత్రం యాభై శాతం మార్కులు రావాలన్నారు. 70 శాతం ఫెయిల్ అయిన విద్యార్థులకు గ్రేస్ మార్కులు ఇచ్చి పాస్ చేయాలన్నారు. నాలుగు రోజుల నుంచి ప్రతి రోజు గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ రెడ్డికి తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించామన్నారు. ప్రిన్సిపాల్ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం వల్లే కాలేజీ ముందు ధర్నాకు దిగాల్సివచ్చిందన్నారు.

అసోసియేషన్ సభ్యులకు అండగా ఉంటా

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్


ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ని కలిసిన మార్కెట్ వెహికల్స్ డ్రైవర్స్, క్లీనర్స్ అసోసియేషన్ సభ్యులు

మారేడుపల్లి,జూన్ 27 (ఆంధ్రజ్యోతి): బోయిన్‌పల్లి మార్కెట్ వర్తకులు, కార్మికుల సంఘం మాజీ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ జ్ఞాపకార్థం ఈనెల 30వ తేదీన బోయిన్‌పల్లి మార్కెట్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మార్కెట్ వెహికిల్స్ డ్రైవర్స్ మరియు క్లీనర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈమేరకు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను వెస్ట్ మారేడుపల్లిలోని నివాసంలో కలిసి ఆహ్వానించారు. తమకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి కృషి చేసేవారని ఈ సందర్భంగా వారు గుర్తుచేసుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మీకు అన్నివిధాలుగా అండగా ఉంటానని ధైర్యంగా ఉండాలని అసోసియేషన్ సభ్యులకు భరోసా ఇచ్చారు. కాగా అంతకు ముందు కుక్కట్‌పల్లి ఎమ్మెల్యే మాధ వరం కృష్ణారావు గురువారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి పరామర్శించారు.

'బోనాలకు' ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోండి

● ఎమ్మెల్యే శ్రీగణేష్

మారేడుపల్లి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మహంకాళి బోనాల పండుగ ఉత్సవాల సందర్భంగా గత ప్రభుత్వం బోనాల ఉత్సవాలకు 15 కోట్ల రూపాయలు మంజూరు జేసిందని, ఇప్పుడు అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 34 శాతం నిధులను పెంచి, 20 కోట్ల రూపాయల నిధులు బోనాల ఉత్సవాలకు మంజూరు చేయడం జరిగిందని కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని ఆలయాల కమిటీ, నిర్వాహకులు, బోనాల నిర్వహణ కోసం ఆర్థిక సహాయం కొరకు పికెట్ విజయనగర్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రతి ఆలయ కమిటీ నిర్వాహకులు దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి దేవాలయాలు అన్నింటికీ నిధులు మంజూరు చేస్తానని శ్రీగణేష్ తెలిపారు.

రైల్వే స్టేషన్‌లో 14 కిలోల గంజాయి పట్టివేత


గంజాయి నిందితుడి అరెస్టును చూపుతున్న రైల్వే డీఎస్పీ జావేద్, సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేస్తున్న జీఆర్‌పీ పోలీసులు ఓ వ్యక్తి నుంచి 14కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రైల్వే డీఎస్పీ జావేద్, సికింద్రాబాద్ జీఆర్‌పీ సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్‌ల కథనం ప్రకారం.. ఒడిస్సా రాయగఢ్ చంద్రాపూర్ తానాకు చెందిన బహాన్‌స్వల్‌సింగ్ (38), కూలీ పనిచేస్తున్నాడు. ఒడిస్సా ఖందామాల్ గ్రామానికి చెందిన భరత్ ఇద్దరూ కలిసి ఒడిస్సా నుంచి రోడ్డు మార్గంలో శ్రీకాకుళం రైల్వేస్టేషన్ వరకు వచ్చి, అక్కడి నుంచి సికింద్రాబాద్ మీదుగా కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో 14 కిలోల గంజాయితో బయలుదేరారు. ఈలోగా గురువారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం నెంబరు 2లో రైల్వే పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఇద్దరి వద్ద 14 కిలోల గంజాయి దొరికింది. ఈ ముఠా సూత్రధారి బహాన్‌స్వల్ సింగ్‌ను పట్టుకోగా, భరత్ పరారీలో ఉన్నాడని డీఎస్పీ చెప్పారు. నిందితుల నుంచి 14 కిలలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు చోరీ

బౌద్ధనగర్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఓ వృద్ధురాలి మెడలో నుంచి ఆగంతకుడు బంగారు గొలుసు తెంపుకుని పారిపోయిన సంఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం... వారాసిగూడకు చెందిన కె.శారద(71) గురువారం ఉదయం 7:30 గంటల సమయంలో ఇంటి గేటు తీసుకుని బయట నిలబడింది. ఇంట్లోకి వెళుతుండగా వెనుక నుంచి గుర్తుతెలియని వ్యక్తి వృద్ధురాలి మెడలో రెండు తులాల బంగారు గొలుసును తెంపాడు. వృద్ధురాలు బంగారు గొలుసును గట్టిగా పట్టుకోవటంతో సగం ఆమె వద్ద ఉండగా, సగం గొలుసుతో ఆగంతుకుడు పారిపోయాడు. తులం బంగారు గొలుసు పోయిందని బాధితురాలు వారాసిగూడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసును నమోదుచేసుకుని సీసీ కెమెరాల సహాయంతో నిందితుడి కోసం గాలిస్తున్నారు.

యువత మత్తుకు అలవాటుపడుతున్నారు

● పీఓడబ్ల్యూ వ్యవస్థాపక అధ్యక్షురాలు సంధ్య

అడ్డగుట్ట, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత పరిస్థితిలో యువత మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని పీఓడబ్ల్యూ వ్యవస్థాపక అధ్యక్షురాలు సంధ్య అన్నారు. గురువారం తుకారాంగేట్‌లో నిర్వహించిన వితంతు, ఒంటరి మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత మత్తుకు అలవాటుపడి కుటుంబ సభ్యులను కోల్పోతున్నారన్నారు. ఈ కారణంగా భార్యా పిల్లలు అనాథలుగా మారుతున్నారన్నారు. మత్తుకు అలవాటుపడి వ్యక్తి చనిపోతే సమాజంలో ఒంటరి మహిళలకు స్థానం లేకుండా పోతుందన్నారు. ఆమెన్ వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు అంబిక మాట్లాడుతూ గర్భంతో ఉన్న మహిళ కడుపులో ఆడ శిశువు అనగానే పొత్తిట్లోనే చంపేస్తున్నారన్నారు. ఒంటరి మహిళలతోపాటు వృద్ధులకు, వితంతువులకు ప్రతి నెల ఐదు వేల పింఛన్ ఇచ్చేవిధంగా ప్రభుత్వం ప్రకాళన చేయాలన్నారు. కార్యక్రమంలో యాక్షన్ ఎయిడ్ సంస్థ కో-ఆర్డినేటర్ సుమతి, సుష్మ పాల్గొన్నారు.

స్కూల్ ఆటోలపై ప్రత్యేక డ్రైవ్

● నిబంధనలు పాటించని 621 మందిపై కేసులు నమోదు

హైదరాబాద్ సిటీ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): స్కూలు పిల్లలను తరలిస్తున్న ఆటోలపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు గురువారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 7.30 గంటల నుంచి 9.30 గంటల వరకు 3.00 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్కూల్ ఆటోలను తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటో నడుపుతున్న 11 మంది, ఎక్కువ మంది స్కూలు పిల్లలను తరలిస్తున్న 95 మందిపై, ఒక మైనర్ ఆటో డ్రైవర్‌పై, పైలెట్ డ్రైవర్‌ను కలిగి ఉన్న 57 మందిపై, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తున్న 40 మందిపై, యూనిఫాం ధరించని 406 మందిపై, డాక్యుమెంట్లు లేకుండా ఆటోలను నడుపుతున్న 11 మందిపై కేసులు నమోదు చేశారు. స్కూల్ ఆటోల్లో విద్యార్థులను తరలిస్తున్న ఆటోలను తల్లిదండ్రులు, పాఠశాల నిర్వాహకులు గమనిస్తుండాలని అడిషనల్ సీపీ ట్రాఫిక్ పి.విశ్వప్రసాద్ తెలిపారు. పరిమితికిమించి విద్యార్థులను ఆటోలో తరలించకుండా చూడాలని సూచించారు.

కాజీపేట సెక్షన్ బైపాస్ లైన్ పనులను పరిశీలించిన జీఎం జైన్

హైదరాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ - కాజీపేట బైపాస్ లైన్ పనుల పురోగతిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ పరిశీలించారు. సుమారు రూ.125 కోట్ల అంచనా వ్యయంతో 21.47 కి.మీ కాజీపేట బైపాస్ లైన్ పనులను ఆయన సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్‌తో కలిసి గురువారం తనిఖీ చేశారు. దక్షిణ మధ్య రైల్వే జోన్‌లోని హసన్‌పర్తి రోడ్ - వరంగల్, హసన్‌పర్తి రోడ్-కాజీపేట స్టేషన్ల మధ్య రైళ్ల రాకపోకలను కాజీపేట బైపాస్ లైన్ సుభతరం చేయనున్నది. ఈప్రాజెక్టులో భాగంగా రైలు కింద రైలు (ఆర్.యూ.ఆర్), 3ప్రధాన వంతెనలు, 31 చిన్నతరహా వంతెనల నిర్మాణాలున్నాయి. ఈ ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తిచేసేందుకు తీసుకోవలసిన చర్యలపై రైల్వేలోని వివిధ విభాగాల అధికారులతో అరుణ్‌కుమార్ జైన్ సమావేశమయ్యారు. అంతకుముందు ఆయన సికింద్రాబాద్ నుంచి కాజీపేట సెక్షన్ వరకు గల రైలు మార్గాన్ని లోకో క్యాబిన్‌లో ప్రయాణిస్తూ తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా మార్గమధ్యంలోని ట్రాక్, వంతెనలు, సిగ్నలింగ్ వ్యవస్థల నిర్వహణకు సంబంధించిన భద్రతా అంశాలను పరిశీలించారు. రైలు నడుస్తున్నప్పుడు లోకో క్యాబిన్‌లో గల లోకో డ్రైవరు, ఇతర సిబ్బంది నిర్వహిస్తున్న విధుల తీరును, వారు పాటిస్తున్న అప్రమత్తతను పరిశీలించారు. లోకో క్యాబిన్‌లో అందుబాటులో ఉన్న భద్రతకు సంబంధించిన లిటరేచర్ మరియు అత్యవసర పరికరాల లభ్యతను తనిఖీ చేశారు. అనంతరం అరుణ్‌కుమార్ జైన్ అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో భాగంగా చేపట్టిన కాజీపేట, వరంగల్ రైల్వేస్టేషన్‌ల పునరాభివృద్ధి పనులను పరిశీలించారు. అలాగే కాజీపేట స్టేషన్‌లోని క్రూ బుకింగ్ లాబీ రన్నింగ్ రూంను పరిశీలించారు.

ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించాలి


బోయిన్‌పల్లి ఆకాష్‌నగర్ కాలనీలోని పార్కును పరిశీలిస్తున్న బోర్డు అధికారి చౌహాన్‌తో జంపన్న ప్రతాప్

బోయిన్‌పల్లి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్‌లో గత కొంతకాలంగా పాలనా వ్యవస్థ అధ్వానంగా మారిందని, అధికారులు ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపిస్తూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పేర్కొన్నారు. కంటోన్మెంట్ బోర్డు ఒకటవ వార్డు బోయిన్‌పల్లి పరిధిలోని ఆకాష్‌నగర్ పార్కుతో పాటు పలు కాలనీలలోని పార్కులను గురువారం బోర్డు అధికారి చౌహాన్‌తో కలిసి జంపన ప్రతాప్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికితీసుకెళ్లారు. న్యూబోయిన్‌పల్లి ఆకాష్‌నగర్ పార్కులో బోర్డు సీఈవో మధుకర్ నాయక్ మంజూరుచేసిన 3.50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే పార్కు అభివృద్ధి పనులను జంపన ప్రతాప్ గురువారం పరిశీలించారు. అనంతరం జంపన ప్రతాప్ మాట్లాడుతూ కాలనీలలో ఉన్నటువంటి పార్కులలో ప్రజల సౌకర్యం కోసం ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని జంపన ప్రతాప్ సూచించారు. బోర్డు అధికారులు ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వార్డుకు రెండు చొప్పున ఓపెన్ జిమ్‌లు ఏర్పాటుచేసేందుకు నిధులు విడుదల చేయాలని కోరారు. ఆకాష్‌నగర్ పార్కులో చిన్నారులు, మహిళలు ఆటవిడుపుకు షటిల్ కోర్టు, క్రికెట్ మైదానం ఏర్పాటు చేస్తున్నారని, సీనియర్ సిటిజన్లకు, యువతకు జిమ్‌లు ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కు అభివృద్ధిలో భాగంగా చెట్ల కొమ్మలు పిచ్చిమొక్కలు తొలగిస్తున్నారని, జులై మొదటివారంలో పార్కు ప్రారంభించి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ విభాగం ఇన్‌స్పెక్టర్ చౌహాన్, దఫేదార్ విజయ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కట్టమైసమ్మ, నల్లపోచమ్మ ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణస్వీకారం


ప్రమాణస్వీకారం చేసిన కట్టమైసమ్మ, పోచమ్మ ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు

బౌద్ధనగర్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): చిలకలగూడ కట్టమైసమ్మ, నల్లపోచమ్మ ఆలయ నూతనంగా ఏర్పాటైన ధర్మకర్తల మండలి సభ్యులు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ అండాళ్, ఆలయ కార్యనిర్వహణాధికారి నూతన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయకమిటీ చైర్మన్‌గా గుంటి కృష్ణ, సభ్యులుగా దేవేందర్‌యాదవ్, అమృత్, జగన్‌రెడ్డి, శ్రీనివాసముదిరాజ్, జానకి, ధరమ్‌వీర్, ఎక్స్ ఆఫీషియో సభ్యునిగా ఆలయ ప్రధానార్చకులు తిరుమలాచార్యులు బాధ్యతలు స్వీకరించారు. టీపీసీసీ కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో పది సంవత్సరాల తర్వాత ఆలయకమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంచాల ఏడుకొండలు, జలంధర్‌రెడ్డి, సందీప్‌రాజ్, అమర్‌నాథ్‌గౌడ్, షకీల్‌ఖాన్, శంకర్, డివిజన్ అధ్యక్షులు అభిషేక్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే కఠిన చర్యలు

● ఎంఆర్ఓ అశోక్ కుమార్


అశోక్ కుమార్

తిరుమలగిరి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి మండల పరిధిలోని ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అహర్నిశలు కృషి చేస్తున్నామని తిరుమలగిరి మండలం ఎంఆర్ఓ అశోక్ కుమార్ అన్నారు. గురువారం మండల కార్యాలయంలో ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. మండల పరిధిలోని ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవడానికి ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామన్నారు. స్థలాలను కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించబోమని చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.